# యిర్మీయా 29వ అధ్యాయము

**1** రాజైన యెకోన్యా తల్లియగు రాణియు, రాజపరి వారమును, 2 యూదాలోను యెరూషలేములోనున్న
అధిపతులును, శిల్పకారులును, కంసాలులును యెరూషలేమును విడిచి వెళ్లిన తరువాత ప్రవక్తయైన యిర్మీయా
పత్రికలో లిఖించి, యూదారాజైన సిద్కియా బబులోనులోనున్న రాజైన నెబుకద్రెజరునొద్దకు పంపిన షాఫాను
కుమారుడైన ఎల్యాశాచేతను,3 హిల్కీయా కుమారుడైన గెమర్యా చేతను, యెరూషలేములోనుండి బబులోనునకు
అతడు చెరగొనిపోయిన జనులకందరికిని పంపించిన మాటలు ఇవే 4- ఇశ్రాయేలు దేవుడును సైన్యముల
కధిపతియునగు యెహోవా తన ప్రేరేపణచేత బబులోనునకు చెరతీసికొని పోబడినవారికందరికి ఈలాగు ఆజ్ఞ
ఇచ్చుచున్నాడు 5 – ఇండ్లు కట్టించుకొని వాటిలో నివసించుడి, తోటలు నాటి వాటి ఫలములను అనుభవించుడి,6
పెండ్లిండ్లు చేసికొని కుమారులను కుమార్తెలను కనుడి, అక్కడ ఏమియు మీకు తక్కువలేకుండ అభివృద్ధిపొందుటకై
వారు కుమారులను కుమార్తెలను కనునట్లు మీ కుమారులకు పెండ్లిండ్లు చేయుడి, మీ కుమార్తెలకు పురుషులను
సంపాదించుడి. 7 నేను మిమ్మును చెరగొనిపోయిన పట్టణముయొక్క క్షేమము కోరి దానికొరకు యెహోవాను
ప్రార్థన చేయుడి, దాని క్షేమము మీ క్షేమమునకు కారణమగును. 8 ఇశ్రాయేలు దేవుడును సైన్యముల కధిపతియునగు
యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు- మీ మధ్యనున్న ప్రవక్తలచేత నైనను మంత్రజ్ఞులచేతనైనను మీరు
మోసపోకుడి, మీలో కలలు కనువారి మాటలు వినకుడి. 9 వారు నా నామమునుబట్టి అబద్ధ ప్రవచనములను
మీతో చెప్పుదురు, నేను వారిని పంపలేదు; ఇదే యెహోవా వాక్కు. 10 యెహోవా ఈ ఆజ్ఞ ఇచ్చుచున్నాడు-
బబులోను రాజ్యమునకు డెబ్బది సంవత్సరములు గతించిన తరువాతనే మిమ్మును గూర్చి నేను పలికిన శుభవార్త
నెరవేర్చి యీ స్థలమునకు మిమ్మును తిరిగి రప్పించునట్లు నేను మిమ్మును దర్శింతును. 11 నేను మిమ్మును గూర్చి
ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన
ఉద్దేశములేగాని హానికరమైనవి కావు; ఇదే యెహోవా వాక్కు. 12 మీరు నాకు మొఱ్ఱ పెట్టుదురేని మీరు నాకు
ప్రార్థన చేయుచు వత్తురేని నేను మీ మనవి ఆలకింతును. 13 మీరు నన్ను వెదకిన యెడల, పూర్ణమనస్సుతో
నన్ను గూర్చి విచారణ చేయునెడల మీరు నన్ను కనుగొందురు, 14 నన్ను నేను మీకు కనబరచుకొందును; ఇదే
యెహోవా వాక్కు. నేను మిమ్మును చెరలోనుండి రప్పించెదను; నేను మిమ్మును చెరపట్టి యే జనులలోనికి ఏ
స్థలములలోనికి మిమ్మును తోలివేసితినో ఆ జనులందరిలోనుండియు ఆ స్థలము లన్నిటిలోనుండియు మిమ్మును
సమకూర్చి రప్పించెదను; ఇదే యెహోవా వాక్కు. ఎచ్చటనుండి మిమ్మును చెరకుపంపితినో అచ్చటికే మిమ్మును
మరల రప్పింతును. 15 బబులోనులో మీకు యెహోవా ప్రవక్తలను నియమించియున్నాడని మీరు చెప్పుకుంటిరే,16
సరే, దావీదు సింహాసనమందు కూర్చునియున్న రాజును గూర్చియు, మీతోకూడ చెరలోనికిపోక యీ పట్టణములో
నివసించు ప్రజలనుగూర్చియు, మీ సహోదరులనుగూర్చియు, యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు 17
సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు- నేను వారిమీదికి ఖడ్గమును క్షామమును తెగులును
పంపుచున్నాను; కుళ్లి కేవలము చెడిపోయి తినశక్యముకాని ఆ అంజూరపు పండ్లను ఒకడు పారవేయునట్లు నేను

వారిని అప్పగించుచున్నాను;18 యెహోవా వాక్కు ఇదే. వారు విననొల్లనివారై, నేను పెందలకడ లేచి ప్రవక్తలైన నా సేవకులచేత వారియొద్దకు పంపిన నా మాటలను ఆలకింపక పోయిరి.19 గనుక నేను ఖడ్గముచేతను క్షామముచేతను తెగులు చేతను వారిని హింసించుచు భూరాజ్యములన్నిటిలో వారిని ఇటు అటు చెదరగొట్టుదును; నేను వారిని తోలివేయు జనులందరిలో శాపాస్పదముగాను విస్మయకారణముగాను అపహాస్యాస్పదముగాను నిందాస్పదముగాను ఉండునట్లు వారిని అప్పగించుచున్నానని యెహోవా సెలవిచ్చుచున్నాడు.20 నేను యెరూషలేములోనుండి బబులోనునకు చెరగొని పోయినవారలారా, మీరందరు యెహోవా ఆజ్ఞను ఆలకించుడి. 21 నా నామమునుబట్టి మీకు అబద్ధప్రవచనములు ప్రకటించు కోలాయా కుమారుడైన అహాబును గూర్చియు, మయశేయా కుమారుడైన సిద్కియాను గూర్చియు, ఇశ్రాయేలు దేవుడును సైన్యముల కధిపతియునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు 22 ఆలకించుడి, వారు ఇశ్రాయేలీయులలో దుర్మార్గము జరిగించుచు, తమ పొరుగువారి భార్యలతో వ్యభిచరించుచు, నేను వారి కాజ్ఞాపింపని అబద్ధపు మాటలను నా నామమునుబట్టి ప్రకటించుచు వచ్చిరి, నేనే యీ సంగతిని తెలిసికొనినవాడనై సాక్షిగానున్నాను. కాగా బబులోను రాజైన నెబుకద్రెజరు చేతికి వారిని అప్పగించుచున్నాను, మీరు చూచుచుండగా అతడు వారిని హతము చేయును;23 చెరపట్టబడి బబులోనులోనున్న యూదావారందరును బబులోనురాజు అగ్నిలో కాల్చిన సిద్కియావలెను అహాబువలెను యెహోవా నిన్ను చేయును గాకని చెప్పుచు వారి పేళ్లను శాపవచనముగా వాడుకొందురు; ఇదే యెహోవావాక్కు. 24 నెహెలామీయుడైన షెమయాకు నీవీమాట తెలియజేయుము 25 – ఇశ్రాయేలు దేవుడును సైన్యముల కధిపతియునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు 26 – వెఱ్ఱివారై తమ్మును తాము ప్రవక్తలనుగా ఏర్పరచుకొనువారిని నీవు సంకెళ్లచేత బంధించి బొండలో వేయించినట్లుగా యాజకుడైన యెహోయాదాకు ప్రతిగా యెహోవా మందిర విషయములలో పై విచారణకర్తయగు యాజకునిగా యెహోవా నిన్ను నియమించెనని యెరూషలేములో నున్న ప్రజలకందరికిని యాజకుడగు మయశేయా కుమారుడగు జెఫన్యాకును యాజకులకందరికిని నీవు నీ పేరటనే పత్రికలను పంపితివే. 27 అనాతోతీయుడైన యిర్మీయాను నీవేల గద్దింపకపోతివి?28 అతడు తన్ను తాను మీకు ప్రవక్తనుగా చేసికొనెనుగదా అదియుగాక– దీర్ఘకాలము మీరు కాపురముందురు, నివసించుటకై యిండ్లు కట్టిచుకొనుడి, ఫలములు తినుటకై తోటలు నాటుడి, అని బబులోనులోనున్న మాకు అతడు వర్తమానము పంపియున్నాడు, 29 అప్పుడు యాజకుడైన జెఫన్యా ప్రవక్తయైన యిర్మీయా వినుచుండగా ఆ పత్రికను చదివి వినిపించెను. 30 అంతట యెహోవావాక్కు యిర్మీయాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను31 చెరలోనున్న వారికందరికి నీవు పంపవలసిన వర్తమాన మేమనగా యెహోవా నెహెలామీయుడైన షెమయానుగూర్చి యీలాగు సెలవిచ్చుచున్నాడు– నేను అతని పంపకపోయినను షెమయా మీకు ప్రవచింపుచు అబద్ధపు మాటలను నమ్మునట్లు చేసెను గనుక యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.32 – నెహెలామీయుడైన షెమయా యెహోవామీద తిరుగుబాటు చేయుదమని చాటించెను గనుక అతనిని అతని సంతానమును నేను శిక్షించుచున్నాను; ఈ జనులలో కాపురముండువాడొకడును అతనికి మిగిలియుండడు, నా ప్రజలకు నేను చేయు మేలును అతడు చూడడు; ఇదే యెహోవా వాక్కు.

# Jeremiah 29

1Now these are the words of the letter that Jeremiah the prophet sent from Jerusalem unto the
residue of the elders which were carried away captives, and to the priests, and to the prophets, and to
all the people whom Nebuchadnezzar had carried away captive from Jerusalem to Babylon;

2(After that Jeconiah the king, and the queen, and the eunuchs, the princes of Judah and Jerusalem,
and the carpenters, and the smiths, were departed from Jerusalem;)

3By the hand of Elasah the son of Shaphan, and Gemariah the son of Hilkiah, (whom Zedekiah king
of Judah sent unto Babylon to Nebuchadnezzar king of Babylon) saying,

4Thus saith the LORD of hosts, the God of Israel, unto all that are carried away captives, whom I
have caused to be carried away from Jerusalem unto Babylon;

5Build ye houses, and dwell in them; and plant gardens, and eat the fruit of them;

6Take ye wives, and beget sons and daughters; and take wives for your sons, and give your daughters
to husbands, that they may bear sons and daughters; that ye may be increased there, and not
diminished.

7And seek the peace of the city whither I have caused you to be carried away captives, and pray unto
the LORD for it: for in the peace thereof shall ye have peace.

8For thus saith the LORD of hosts, the God of Israel; Let not your prophets and your diviners, that
be in the midst of you, deceive you, neither hearken to your dreams which ye cause to be dreamed.

9For they prophesy falsely unto you in my name: I have not sent them, saith the LORD.

10For thus saith the LORD, That after seventy years be accomplished at Babylon I will visit you, and
perform my good word toward you, in causing you to return to this place.

11For I know the thoughts that I think toward you, saith the LORD, thoughts of peace, and not of
evil, to give you an expected end.

12Then shall ye call upon me, and ye shall go and pray unto me, and I will hearken unto you.

13And ye shall seek me, and find me, when ye shall search for me with all your heart.

14And I will be found of you, saith the LORD: and I will turn away your captivity, and I will gather
you from all the nations, and from all the places whither I have driven you, saith the LORD; and I will
bring you again into the place whence I caused you to be carried away captive.

15Because ye have said, The LORD hath raised us up prophets in Babylon;

[16]Know that thus saith the LORD of the king that sitteth upon the throne of David, and of all the people that dwelleth in this city, and of your brethren that are not gone forth with you into captivity;

[17]Thus saith the LORD of hosts; Behold, I will send upon them the sword, the famine, and the pestilence, and will make them like vile figs, that cannot be eaten, they are so evil.

[18]And I will persecute them with the sword, with the famine, and with the pestilence, and will deliver them to be removed to all the kingdoms of the earth, to be a curse, and an astonishment, and an hissing, and a reproach, among all the nations whither I have driven them:

[19]Because they have not hearkened to my words, saith the LORD, which I sent unto them by my servants the prophets, rising up early and sending them; but ye would not hear, saith the LORD.

[20]Hear ye therefore the word of the LORD, all ye of the captivity, whom I have sent from Jerusalem to Babylon:

[21]Thus saith the LORD of hosts, the God of Israel, of Ahab the son of Kolaiah, and of Zedekiah the son of Maaseiah, which prophesy a lie unto you in my name; Behold, I will deliver them into the hand of Nebuchadrezzar king of Babylon; and he shall slay them before your eyes;

[22]And of them shall be taken up a curse by all the captivity of Judah which are in Babylon, saying, The LORD make thee like Zedekiah and like Ahab, whom the king of Babylon roasted in the fire;

[23]Because they have committed villany in Israel, and have committed adultery with their neighbours' wives, and have spoken lying words in my name, which I have not commanded them; even I know, and am a witness, saith the LORD.

[24]Thus shalt thou also speak to Shemaiah the Nehelamite, saying,

[25]Thus speaketh the LORD of hosts, the God of Israel, saying, Because thou hast sent letters in thy name unto all the people that are at Jerusalem, and to Zephaniah the son of Maaseiah the priest, and to all the priests, saying,

[26]The LORD hath made thee priest in the stead of Jehoiada the priest, that ye should be officers in the house of the LORD, for every man that is mad, and maketh himself a prophet, that thou shouldest put him in prison, and in the stocks.

[27]Now therefore why hast thou not reproved Jeremiah of Anathoth, which maketh himself a prophet to you?

[28]For therefore he sent unto us in Babylon, saying, This captivity is long: build ye houses, and dwell in them; and plant gardens, and eat the fruit of them.

[29]And Zephaniah the priest read this letter in the ears of Jeremiah the prophet.

30Then came the word of the LORD unto Jeremiah, saying,

31Send to all them of the captivity, saying, Thus saith the LORD concerning Shemaiah the
Nehelamite; Because that Shemaiah hath prophesied unto you, and I sent him not, and he caused you to trust in a lie:

32Therefore thus saith the LORD; Behold, I will punish Shemaiah the Nehelamite, and his seed: he shall not
have a man to dwell among this people; neither shall he behold the good that I will do for my people, saith
the LORD; because he hath taught rebellion against